# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY | 17.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10 + 8 + 32 పేజీల బతుకమ్మ అనుబంధం Pages: 10 + 8 + 32 Bathukamma Supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 233 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## పుతిన్ ప్రత్యర్థి నావల్నీ మృతి

- జైలులో అనుమానాస్పద స్థితిలో రష్యా ప్రతిపక్ష నాయకుడి మరణం
- అధ్యక్ష ఎన్నికల వేళ కీలక పరిణామం
- ముమ్మాటికీ హత్యేనన్న ప్రతిపక్షాలు
- పుతిన్‌పై వివిధ దేశాధినేతల విమర్శలు

› 5



## యుక్త వయసుకు 'గుండె' గండం!

- మూడు పదులకే మూగబోతున్న హృదయం
- రాష్ట్రంలో ఒకేరోజు నలుగురి మృతి
- మృతుల్లో ఇద్దరు వైద్యులు, ఓ విద్యార్థి

› 6



## సీబీఎస్‌ఈ పరీక్షల వాయిదా లేదు

- ఢిల్లీలో రైతుల ధర్నాతో 10, 12 వార్షిక పరీక్షలు వాయిదా వేసినట్టు ప్రచారం
- వదంతులను ఖండించిన సీబీఈఎస్

› 5



## ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

నామినేటెడ్ పదవుల నియామకాలు షురూ

› 6



## ఆధార్ ఉంటేనే గృహజ్యోతి

- విద్యుత్తు కనెక్షన్ నంబర్‌కు ఆధార్‌తో అనుసంధానం
- లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి
- మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

› 4





### విపక్షం సిద్ధం.. అధికారపక్షం పరార్

# కాంగ్రెస్ తెల్లమొఖం!

**• 2016 మార్చి 31**

తెలంగాణలో నీటిపారుదల వ్యవస్థపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సభలో చర్చకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసింది. కానీ, అప్పుడు సీఎల్పీ నేతగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం ఈ అంశంపై తాము ప్రిపేర్ అయ్యి రాలేదని చేతులెత్తేశారు.

**• 2024 ఫిబ్రవరి 16**

అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. నాటి సీఎల్పీ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డినే ఇప్పుడు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి. గత పదేండ్లలో నీటిపారుదల రంగంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదలచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ మంత్రి ఉత్తమ్ గురువారమే (15వ తేదీ) ప్రకటించారు. అందుకు విపక్షాలన్నీ సర్వసన్నద్ధంగా సభకు వచ్చాయి. తీరా, సభను సాగదీసి సాగదీసి వాయిదా వేశారు. శ్వేతపత్రం ఎక్కడ అని అడిగితే 17వ తేదీన సభలో పెడుతాం అని ప్రభుత్వం జవాబు చెప్పింది. అంటే ముందుగా చెప్పిన సమయానికి ప్రభుత్వం ఆ అంశంపై ప్రిపేర్ అయ్యి రాలేదన్నమాట. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ ప్రిపేర్ కాలేదు.. నేడు అధికారంలోకి వచ్చినా ప్రిపేర్ అయ్యి రాలేదు. ఇదీ ప్రాజెక్టులపై కాంగ్రెస్ వ్యవహారం.

- విపక్షంలో 'ప్రిపేర్ కాలే'!.. ప్రభుత్వంలో 'ప్రిపేరై రాలే'!!
- నీటిపారుదల చర్చపై నాడూ నేడూ కాంగ్రెస్ తీరిదే
- ఇరిగేషన్‌పై శ్వేతపత్రమని అధికారపక్షం మొదట హడావుడి
- చర్చ జరుపకుండానే యూటర్న్.. సభ నేటికి వాయిదా
- చర్చించాల్సిందేనని బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యుల పట్టు
- ఎందుకు చర్చించరో చెప్పాలని నిలదీసిన హరీశ్‌రావు
- కుంటిసాకులు చెప్పిన అధికార పక్షం.. రోజంతా సాగదీత
- నేడు చర్చిద్దామంటూ మాటమార్చిన అధికారపక్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): నీటిపారుదల రంగంపై శుక్రవారం శ్వేతపత్రం విడుదల చేస్తామంటూ హడావుడి చేసిన ప్రభుత్వం.. చివరికి తానే 'తెల్ల'మొఖం వేసింది. అవకాశం ఉన్నా.. సమయం ఉన్నా.. చర్చ జరుపకుండానే యూటర్న్ తీసుకున్నది. సభను హడావుడిగా శనివారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం పెద్ద స్కాం అని, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో చేసిన అక్రమాలన్నీ శ్వేతపత్రంలో బయటపెడుతామంటూ మొదటి నుంచీ సవాళ్లు విసురుతున్న అధికార కాంగ్రెస్ నేతలు.. తీరా సమయానికి వెనుకడుగు వేశారు. చర్చకు సిద్ధమని ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్, మరో ప్రతిపక్షం బీజేపీ ప్రకటించినా కాంగ్రెస్ జారుకున్నది. 'ప్రిపేర్' కాలేదని, అందుకే సభను వాయిదా వేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి శుక్రవారం సభలో కులగణనపై ప్రభుత్వ తీర్మానం, 'తెలంగాణ రాష్ట్ర › 4వ పేజీలో

### బర్త్‌డే రోజు.. బండలేసే కుట్ర!

శనివారం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని బీఆర్‌ఎస్ నిర్ణయించింది. వీటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను సభకే పరిమితం చేసేందుకు ప్రభుత్వం ఇరిగేషన్‌పై చర్చను శనివారానికి వాయిదా వేసిందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతున్నది. కథ మొత్తం మేడిగడ్డ చుట్టూ తిప్పడం ద్వారా.. మరోమారు కేసీఆర్‌పై నోరుపారేసుకోవడం ద్వారా.. సాగునీటి రంగంలో తెలంగాణ విజయాలను మరుగున పర్చవచ్చన్నది అధికార పక్షం ఆలోచనగా కనిపిస్తున్నది.

# బీసీ కులగణనపై చట్టం చేయండి



- అసెంబ్లీ తీర్మానంతోనే సరిపెట్టొద్దు.. అప్పడే బీసీలకు న్యాయం
- సర్వేకు నిర్ణీత కాలవ్యవధి పెట్టండి.. కడియం, గంగుల డిమాండ్
- సమగ్ర ఇంటింటి సర్వే.. తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం
- స్వాగతించిన బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు
- బిల్లు పెడితేనే చట్టబద్ధత వస్తది: కేటీఆర్
- కులగణనకు చట్టం అక్కర్లేదు: పొన్నం
- ఇంటింటా సర్వే చేస్తాం: భట్టి విక్రమార్క
- ఇది సమగ్ర సర్వేనే: సీఎం రేవంత్‌రెడ్డి
- చర్చ అనంతరం అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): బీసీ కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం పెట్టడం కాదని, చట్టం చేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. బిల్లు పెట్టి చట్టం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు తీర్మానంతో తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. బీసీ కుల గణనపై చట్టం చేస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (బీసీ కుల గణన) తీర్మానాన్ని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సుదీర్ఘ చర్చ జరిగింది. అనంతరం ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌తోపాటు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ బీసీ కులగణనను స్వాగతిస్తున్నట్టు ప్రకటించాయి. ఈ సందర్భంగా జరిగిన చర్చలో బీఆర్‌ఎస్ తరపున గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు స్పష్టంచేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల ముందు తీర్మానాన్ని ప్రవేశపెట్టి చేతులు దులుపుకొనే ధోరణి ప్రభుత్వంలో కనిపిస్తున్నదని విమర్శించారు. కుల గణనను › 4వ పేజీలో





